నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 02.

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

12 మార్చి 2025
పేజీలు 8

**వికాస్ లిక్విడ్ ఇంజిన్**

తమిళనాడు మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో ప్రయోగ వాహక నౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చే వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను ఇస్రో విజయవంతంగా పునఃప్రారంభించింది. అంతరిక్షంలో ఉపగ్రహాలను ప్రయోగించిన వాహక నౌకలను మళ్లీ వినియోగించుకునేందుకు చేస్తున్న పరీక్షల్లో ఇదొక సానుకూల పరిణామం. ఇంజిన్‌ను 60 సెకన్లు, తర్వాత 120 సెకన్లు ఆపేసి మళ్లీ ఏడు సెకన్లు మండించింది. రాకెట్ లాంచర్లలో ద్రవ ఇంధన దశలో వికాస్ లిక్విడ్ ఇంజిన్ చాలా కీలకం.

# కోశ లోటు నుంచి వడ్డీ చెల్లింపులను తీసివేస్తే వచ్చేది?

గ్రూప్స్ ప్రత్యేకం ఎకానమీ

1. కింది వాటిలో ప్రత్యక్ష పన్ను కానిది?
   1) ఆదాయపు పన్ను 2) ఆస్తి పన్ను
   3) వినోదపు పన్ను 4) ఇంటి పన్ను
2. కింది వాటిలో కేంద్ర పన్ను?
   1) కార్పొరేషన్ పన్ను 2) సంపద పన్ను
   3) కస్టమ్స్ పన్ను 4) పైవన్నీ
3. ప్రస్తుతం దేశంలో అధిక రాబడిని ఇచ్చే పన్ను?
   1) కార్పొరేషన్ పన్ను 2) ఆదాయపు పన్ను
   3) సర్వీస్ ట్యాక్స్ 4) ఎక్సైజ్ సుంకం
4. కాల్డర్ సూచించిన పన్ను?
   1) సంపద పన్ను 2) బహుమతి పన్ను
   3) 1, 2 4) ఏదీకాదు
5. మొదటి ఆర్థిక సంఘం చైర్మన్?
   1) సంతానం 2) ఏకే చందా
   3) కేసీ నియోగి 4) వైవై చవాన్
6. 14వ ఆర్థిక సంఘం చైర్మన్?
   1) కేసీ పంత్ 2) వైవీ రెడ్డి
   3) ఏఎం ఖుస్రూ 4) రంగరాజన్
7. దేశంలో కోశవిధానం పరిధి?
   1) పన్నుల రాబడి, వ్యయాలకు సంబంధించింది
   2) రుణం, లోటు బడ్జెట్ విధానాలకు విస్తరించింది
   3) 1, 2 4) ఏదీకాదు
8. ఆర్థిక వ్యవస్థలో మార్పులకు ద్రవ్య విధానం కంటే కోశ విధానమే చాలా శక్తిమంతమైన సాధనాన్ని వివరించినవారు?
   1) అమర్త్య సేన్ 2) జేఎం కీన్స్
   3) ఆడం స్మిత్ 4) మహలనోబిస్
9. కింది వాటిలో కోశ విధాన సాధనాలు?
   1) పన్నుల విధానం 2) వ్యయ విధానం
   3) ప్రభుత్వ రుణం, లోటు బడ్జెట్ విధానం
   4) పైవన్నీ
10. వస్తువుల సేవల పన్ను ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
    1) 2017, జూన్ 1 2) 2017, జూలై 1
    3) 2017, ఏప్రిల్ 1 4) 2017, ఆగస్ట్ 15
11. వస్తువుల సేవల పన్నుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం?
    1) 102 2) 101 3) 121 4) 120
12. కింది వాటిలో జీఎస్‌టీ పరిధిలోకి రానివి?
    1) ఆల్కహాల్ 2) విద్యుత్
    3) రియల్ ఎస్టేట్ 4) పైవన్నీ
13. 16వ ఆర్థిక సంఘం చైర్మన్?
    1) కేసీ నియోగి
    2) అరవింద్ పనగారియా
    3) వైవీ రెడ్డి 4) ఎన్‌కే సింగ్
14. 14వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు కేంద్రం మొత్తం పన్నుల్లో రాష్ట్రాల వాటా ఎంత?
    1) 29.5 శాతం 2) 30.5 శాతం
    3) 32 శాతం 4) 42 శాతం
15. 2016, నవంబర్ 3న నిర్ణయించిన జీఎస్‌టీ కౌన్సిల్ పన్ను రేట్లను గుర్తించండి?
    1) 5, 12, 18, 28 శాతం
    2) 6, 14, 19, 25 శాతం
    3) 7, 10, 19, 23 శాతం
    4) 12, 18, 22, 29 శాతం
16. ఏ పన్నులు కేంద్రం విధించి రాష్ట్రాల ద్వారా వసూలై రాష్ట్రాలే ఉపయోగించుకుంటాయి?
    1) స్టాంప్ పన్నులు
    2) ప్రయాణికులు, వస్తువుల రవాణా పన్ను
    3) ఎస్టేట్ డ్యూటీ
    4) పత్రికలపై పన్ను
17. కార్పొరేషన్ ట్యాక్స్ అనేది?
    1) రాష్ట్రం విధించి వాటికే చెందుతుంది
    2) కేంద్రం విధించి రాష్ట్రాలు వసూలు చేసి రాష్ట్రాలే వినియోగిస్తాయి
    3) కేంద్రం విధించి కేంద్ర, రాష్ట్రాలు వసూలు చేసి పంచుకుంటాయి
    4) కేంద్రం విధించి కేంద్రం వసూలు చేసి కేంద్రానికే చెందుతుంది
18. కోశ లోటు నుంచి వడ్డీ చెల్లింపులను తీసివేస్తే వచ్చేది?
    1) ప్రాథమిక లోటు 2) రెవెన్యూ లోటు
    3) బడ్జెట్ లోటు 4) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-4, | 3-2, | 4-3, |
| 5-3, | 6-2, | 7-3, | 8-2, |
| 9-4, | 10-2, | 11-2, | 12-4, |
| 13-2, | 14-2, | 15-1, | 16-1, |
| 17-4, | 18-1. | | |




1. దేశంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ప్రారంభించిన మొదటి రాష్ట్రం?
   1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
   3) గుజరాత్ 4) పంజాబ్
2. కనిష్ఠ ప్రత్యామ్నాయ పన్ను దేనిపై విధిస్తారు?
   1) సినీ పరిశ్రమ
   2) మూలధనంపై ఆదాయం
   3) శూన్య పన్ను కంపెనీలు
   4) ప్రొఫెషనల్స్
3. నీతి ఆయోగ్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 2014 2) 2016
   3) 2015 4) 2017
4. ఇటీవల కాలంలో దేశంలో ప్రభుత్వ వ్యయం అధికంగా పెరగడానికి కారణాలు?
   ఎ. పట్టణీకరణ బి. వడ్డీ చెల్లింపులు
   సి. సబ్సిడీలు డి. రక్షణ వ్యయం
   1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
   3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి
5. సేవా పన్నుకు సంబంధించిన అంశాలను రివ్యూ చేయడానికి ఆర్థిక శాఖలో నియమించిన ప్యానెల్ ఏది?
   1) రస్తోగి ప్యానెల్
   2) రంగరాజన్ ప్యానెల్
   3) అభిజిత్ సేన్ ప్యానెల్
   4) అహ్లువాలియా ప్యానెల్
6. కోశ విధానం దేనితో సంబంధం కలిగి ఉంది?
   1) ఎగుమతులు, దిగుమతులు
   2) ప్రభుత్వ రాబడి, ఖర్చు
   3) కరెన్సీ జారీ
   4) జనాభా నియంత్రణ
7. కింది వాటిలో క్యాపిటల్ మార్కెట్ సంస్కరణలకు సంబంధించిన కమిటీ ఏది?
   1) కేల్కర్ 2) నరేష్ చంద్ర
   3) మాలేగావ్ 4) స్వామినాథన్
8. విలువ ఆధారిత పన్ను వ్యవస్థ దేనికి వర్తిస్తుంది?
   1) ఎక్సైజ్ డ్యూటీ 2) ఆదాయ పన్ను
   3) ఎస్టేట్ డ్యూటీ
   4) వ్యవసాయంపై పన్నులు
9. ఎస్‌బీని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 1954 2) 1955
   3) 1972 4) 1956
10. కింది వాటిలో ఏది పరోక్ష పన్ను?
    1) ఎస్టేట్ 2) సంపద
    3) కార్పొరేషన్ 4) అమ్మకపు
11. కింది వాటిలో ఏ పన్నును పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించారు?
    1) ఎస్టేట్ సుంకం 2) అమ్మకపు పన్ను
    3) కార్పొరేషన్ పన్ను 4) ఏదీకాదు
12. ఇప్పటివరకు రాష్ట్రపతి ద్వారా ఎన్ని ఫైనాన్స్ కమిషన్లను నియమించారు?
    1) 16 2) 11 3) 12 4) 13
13. ఎల్‌ఐసీ ఏర్పడిన సంవత్సరం?
    1) 1956 2) 1957
    3) 1958 4) 1960
14. విలువ ఆధారిత పన్ను (వ్యాట్) పద్ధతిని తొలి సారి సిఫారసు చేసిన కమిటీ ఏది?
    1) ఎల్‌కే ఝూ 2) రాజా చెల్లయ్య
    3) నరసింహం 4) దత్
15. రాజా చెల్లయ్య పేరు దేనితో ముడిపడి ఉంది?
    1) పన్నుల సంస్కరణలు
    2) కార్మిక విధానం సంస్కరణలు
    3) విదేశీ వాణిజ్య విధానం సంస్కరణలు
    4) ఉదారీకరణ విధానం, సంస్కరణలు
16. పన్నులను నిషేధించడం, రద్దు చేయడం, విమోచనం లేదా క్రమపరచడానికి మాత్రమే సంబంధించి పని చేసే బిల్లు ఏది?
    1) వాయిదా 2) మనీ
    3) ప్రతిపాదన 4) ఆర్డినెన్స్
17. మోడ్‌వ్యాట్ (MODVAT) పూర్తి రూపం?
    1) మాడిఫైడ్ వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్
    2) మాడిఫైడ్ వ్యాల్యూ అష్యూర్డ్ ట్యాక్స్
    3) మాడిఫైడ్ వ్యాల్యూ ఆల్టర్నేటివ్ ట్యాక్స్
    4) ఏదీకాదు
18. NEFT, RTGS అంటే?
    1) ధన బదిలీ
    2) ఖజానా నియంత్రణ విధానం
    3) పన్ను వసూలు- మానిటరింగ్
    4) జీఎస్‌టీ అమలుపరచడం
19. ఆరో పే కమిషన్ అధ్యక్షులు ఎవరు?
    1) జస్టిస్ ఏకే మజుందార్
    2) జస్టిస్ ఆర్‌సీ లహోటి
    3) జస్టిస్ ఏఆర్ లక్ష్మణ్
    4) జస్టిస్ బీఎన్ శ్రీకృష్ణ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-3, | 3-3, | 4-3, |
| 5-1, | 6-2, | 7-2, | 8-1, |
| 9-2, | 10-4, | 11-2, | 12-1, |
| 13-1, | 14-1, | 15-1, | 16-2, |
| 17-1, | 18-1, | 19-4, | |

1. రాజ్యాంగంలో బడ్జెట్ గురించి తెలిపే నిబంధన?
   1) 116 2) 111 3) 110 4) 112
2. బడ్జెట్‌లో వివిధ అంశాలకు గత బడ్జెట్‌లను ఆధారంగా తీసుకుంటే దాన్ని ఏ బడ్జెట్ అంటారు?
   1) సంప్రదాయ 2) శూన్యాధార
   3) మధ్యంతర 4) తాత్కాలిక
3. గతాన్ని పూర్తిగా విస్మరించి వర్తమాన అంశాలకు ప్రాధాన్యమిస్తూ ప్రస్తుత అవశ్యకతను బట్టి రూపొందించే బడ్జెట్?
   1) సంప్రదాయ 2) మధ్యంతర
   3) శూన్యాధార 4) తాత్కాలిక
4. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
   1) 1921 2) 1923
   3) 1925 4) 1924
5. బడ్జెట్‌లో మొత్తం రాబడి కంటే మొత్తం వ్యయం తక్కువగా ఉంటే దాన్ని ఏమంటారు?
   1) లోటు బడ్జెట్ 2) జీరో బేస్డ్ బడ్జెట్
   3) సంతులిత బడ్జెట్ 4) మిగులు బడ్జెట్
6. బడ్జెట్‌లో మొత్తం రాబడి కంటే మొత్తం వ్యయం ఎక్కువగా ఉంటే దాన్ని ఏమంటారు?
   1) లోటు బడ్జెట్ 2) సంతులిత బడ్జెట్
   3) మిగులు బడ్జెట్ 4) ఏదీకాదు
7. కింది వాటిలో ఏది బ్యాంకింగ్/ ఫైనాన్స్‌కు చెందని పదం?
   1) క్రెడిట్ కార్డ్ 2) డిఫ్లూజన్ 3) ఈఎంఐ
   3) హెల్త్ టు మెచ్యూరిటీ (2)
8. దేశంలో తొలిసారి బడ్జెట్ ప్రసంగం చేసిన వ్యక్తి?
   1) జేమ్స్ విల్సన్ 2) నెహ్రూ
   3) జాన్ మథాయ్ 4) షణ్ముఖం శెట్టి
9. శూన్యాధార బడ్జెట్ ప్రధాన సుగుణం?
   1) లోటు బడ్జెట్ భర్తీ
   2) లాభాలు పెరగడం
   3) లోటు విత్తం శూన్యం
   4) ప్రభుత్వ వ్యయ హేతుబద్ధీకరణ
10. ఏ కమిటీ సిఫారసు ఆధారంగా రైల్వేల బడ్జెట్‌ను వేరు చేశారు?
    1) ఆర్‌సీ దత్ 2) శివరామన్
    3) అక్‌వర్త్ 4) నరసింహన్
11. కోశ లోటు అంటే?
    1) బడ్జెట్ లోటు + రుణాలు
    2) బడ్జెట్ లోటు – రుణాలు
    3) బడ్జెట్ లోటు X రుణాలు
    4) ఏదీకాదు
12. రెవెన్యూ కోశ లోటు తగ్గించడానికి విజయ్ కేల్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసు చేసిన చట్టం?
    1) SICA 2) MRTP Act
    3) FRBM Act 4) CCI
13. శూన్య ఆధారిత బడ్జెట్ విధానం ఏ ప్రధాని కాలంలో ప్రవేశ పెట్టారు?
    1) రాజీవ్‌గాంధీ 2) చంద్రశేఖర్
    3) వీపీ సింగ్ 4) దేవెగౌడ
14. ప్రభుత్వం పూర్తి బడ్జెట్ కాకుండా తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టడాన్ని ఏమని పిలుస్తారు?
    1) జడ్‌బీబీ 2) ఓట్ ఆన్ అకౌంట్
    3) ఫెడరల్ విత్తం 4) లోటు విత్తం
15. ఆదాయ-వ్యయాలు సమానంగా ఉంటే ఏర్పడే బడ్జెట్?
    1) మిగులు 2) లోటు
    3) సంతులిత 4) ఏదీకాదు
16. ఆర్థిక మాంద్యాన్ని జేఎం కీన్స్ ఏ బడ్జెట్ సహాయంతో తొలగించారు?
    1) మిగులు 2) లోటు
    3) సంతులిత 4) 1, 2
17. దేశంలో అత్యధికసార్లు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది?
    1) ప్రణబ్ ముఖర్జీ 2) పీ చిదంబరం
    3) ఆర్ చిదంబరం 4) మొరార్జీ దేశాయ్
18. FRBM ను విస్తరించండి?
    1) ఫ్యాక్టర్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీ బ్యాంకింగ్ మేనేజ్‌మెంట్
    2) ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్
    3) ఫైనాన్స్ రెగ్యులేటర్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్
    4) ఫారెన్ రెస్పాన్సిబిలిటీ బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్
19. బడ్జెట్ అంటే ఏమిటి?
    1) మొత్తం ఆదాయం-మొత్తం వ్యయం
    2) కేంద్ర ప్రభుత్వం ఆర్జించిన మొత్తం వ్యయం
    3) ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ, వ్యయాల అంచనాలు వివరించే పత్రం
    4) దేశ వనరులను సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలో వివరించే పత్రం
20. FRBM చట్టం ప్రధానంగా ఏ లోటును ప్రస్తావిస్తుంది?
    1) కోశ 2) రెవెన్యూ, కోశ
    3) ప్రాథమిక 4) బడ్జెట్
21. అమ్మకాలను వృద్ధి చేయడానికి చేసే వ్యయాలు?
    1) క్యాపిటల్ 2) రెవెన్యూ
    3) సబ్సిడైజ్డ్ 4) ప్రకటన
22. బడ్జెట్ విశ్లేషణలో రెవెన్యూ రాబడుల కంటే రెవెన్యూ వ్యయం అధికంగా ఉంటే?
    1) రెవెన్యూ లోటు 2) కోశ సంబంధ లోటు
    3) బడ్జెట్ లోటు 4) ప్రాథమిక లోటు
23. బడ్జెట్ సమయం మార్చిన ఆర్థిక శాఖ మంత్రి?
    1) ఉపేంద్రజీత్ కౌర్
    2) విజయలక్ష్మీ పండిట్
    3) యశ్వంత్ సిన్హా
    4) సుచేత కృపలానీ
24. ఆర్థిక లోటు అంటే? (ఆఆర్‌బీ-2013)
    1) ఎగుమతులు, దిగుమతుల మధ్య ఉండే అంతరం
    2) మొత్తం వసూళ్ల విదేశీ రుణాల మధ్య ఉండే అంతరం
    3) ప్రభుత్వ మొత్తం వ్యయం, మొత్తం వసూళ్ల మధ్య ఉండే అంతరం
    4) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-4, | 2-1, | 3-3, | 4-4, | 5-4, |
| 6-1, | 7-2, | 8-1, | 9-4, | 10-3, |
| 11-1, | 12-3, | 13-1, | 14-2, | 15-3, |
| 16-2, | 17-4, | 18-2, | 19-3, | 20-2, |
| 21-4, | 22-1, | 23-3, | 24-3. | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

